



# కరపత్రం

SINCE 2014

మంగళవారం మార్చి 25 2025 | సంపుటి :0 | సంచిక : 162 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులును ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.



## భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు: మంత్రి పొంగులేటి

ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన ఉందని.. అయితే గడువు పొడిగించే ఆలోచన ఇప్పటికైతే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ కి ఆశించిన స్పందన ఉందని.. అయితే గడువు పొడిగించాలనే ఆలోచన ఇప్పటివరకూ లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం డబ్బులు చెల్లించిన ప్రతి ఒక్కరికీ తగిన పరిశీలన అనంతరం ప్రొసీడింగ్స్ ఇస్తామన్నారు. గతంలో 10 శాతం రిజిస్ట్రేషన్ అయిన లేఅవుట్లలో.. మిగిలిన 90 శాతం ప్లాట్స్‌కు కూడా ఇప్పుడు ఎల్ఆర్ఎస్ చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ ఆవరణలో పొంగులేటి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

భూభారతి అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని పొంగులేటి వెల్లడించారు. రెవెన్యూ సర్వే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని.. దాదాపు వెయ్యిమంది సర్వేయర్లను నియమిస్తామని చెప్పారు. స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ఆధార్‌తో అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. అయితే, గతంలో అన్‌లైన్‌లో నమోదు చేసుకున్న 12 లక్షల సాదాబైనామీలను మాత్రమే భూభారతి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామన్నారు.

# బోగీలో ఒంటరి యువతిపై అత్యారానికి యత్నం



### తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

హైదరాబాద్,మార్చి24(ఆర్ఎన్ఎ):ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది.

మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వడగళ్ల రైతులను ఆదుకోవాలి


### నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన

- అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క, జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు.
- రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
- అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

2లో

## పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల



బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పేజి 2లో

## ఆశా వర్కర్లను తక్షణమే విడుదల చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.. అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, పేజి 2లో

## డ్రెయిన్ల ఆధునీకరణ పనులు చేపట్టాలి

ఎండాకాలంలోనే పూర్తి చేయాలన్న రైతులు

2లో

డ్రెయిన్ల ఆధునీకరణలో ఏ ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వీటిలో తూడు పెరగడం వల్ల నీటి సరఫరా ఆగిపోతోందని అన్నారు. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పోడూరు, పెనుగొండ మండలాల పరిధిలో నక్కల డ్రెయిన్ విస్తరించి ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు.





## ఎస్ఆర్‌నగర్‌లో భారీపేలుడు

# రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణం..

# మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్ : నిన్న ఎంఎంటీఎస్ రైలులో ఓ యువతిపై అత్యాచారయత్నం జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అత్యాచాయత్నం నుంచి తనను తాను రక్షించుకునేందుకు ఓ యువతి ఎంఎంటీఎస్ రైలు నుంచి కిందకు దూకాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ ఘటనపై త్వరగా విచారణను పూర్తి చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కేటీఆర్ అభ్యర్థించారు. పేజి 2లో

## వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

- పలు జిల్లాల్లో దెబ్బతిన్న మక్క,మామిడి పంటలు
- ఆందోళనలో పంటనష్టపోయిన రైతులు

2లో

# ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

## ఆ దిశగా చర్యలు అవసరమన్న ఎమ్మెల్యే





శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు.



## నిశీథి వేళలో.. ప్రకృతి ఒడిలో.. దేశంలోనే తొలి 'నైట్ సఫారీ'కి సన్నాహాలు!



చిమ్మచీకట్లను చీల్చుకుంటూ ప్రకృతిలో ప్రయాణం చేస్తుంటే.. రాత్రివేళల్లో వన్యప్రాణులు, ముఖ్యంగా నిశాచర జీవులను వాటి సహజ ఆవాసంలో గమనిస్తుంటే.. సరిగ్గా ఇలాంటి అనుభూతినే అందించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. 'కుక్రైల్ నైట్ సఫారీ, అడ్వెంచర్ పార్క్ ' పేరిట దేశంలోనే తొలిసారి ఈ తరహా పార్క్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. పర్యటక అభివృద్ధితోపాటు పచ్చదనం పెంపు, వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యంగా రూ.1500 కోట్లతో రెండు దశల్లో దీన్ని అభివృద్ధి చేయనుంది. వచ్చే నెలలో పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.

ప్రఖ్యాత 'సింగపూర్ నైట్ సఫారీ' స్ఫూర్తితో యూపీ ప్రభుత్వం 850కుపైగా ఎకరాల్లో ఈ ప్రాజెక్టు చేపడుతోంది. లఖ్‌నవూలో కుక్రైల్ రక్షిత అటవీ ప్రాంతం సమీపంలో దీన్ని అభివృద్ధి చేయనుంది. జీవవైవిధ్యానికి పేరుపొందిన ఈ ప్రాంతం.. వివిధ రకాల వృక్ష, జీవజాలానికి నిలయంగా ఉంది.

రూ.631 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న తొలి దశ పనుల్లో భాగంగా నైట్ సఫారీ, అడ్వెంచర్ పార్క్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఎన్‌క్లోజర్ల ఏర్పాటు, పర్యటకులకు సౌకర్యాలు వంటివాటిపై దృష్టి సారించనున్నారు. 24 నెలల్లో పనులు పూర్తవుతాయని భావిస్తున్నారు.

డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

సహజమైన చీకటి వాతావరణం నేపథ్యంలో ప్రత్యేకంగా రూపొందించిన లైటింగ్ వ్యవస్థల ఏర్పాటు, పర్యావరణహితమైన ఈవీ వాహనాలు, పక్షి ప్రేమికుల కోసం ప్రత్యేక విభాగాలు, వన్యప్రాణుల సంరక్షణ గురించి అవగాహన కల్పించేందుకు సమాచార కేంద్రాలు, సఫారీ థీమ్ వసతి సౌకర్యాలు, ట్రామ్ సర్వీసు వంటివి కల్పించనున్నారు.

సింహాలు, చిరుతలు, కృష్ణ జింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు, హైనా తదితర జంతువులు, వివిధ రకాల పక్షులు, సరీసృపాల కోసం 38 ఎన్‌క్లోజర్ల ఏర్పాటు, ఆర్ట్ గ్యాలరీ, సాహస క్రీడలు, వెటర్నరీ హాస్పిటల్, 7డీ థియేటర్ వంటివి ఏర్పాటు చేయనున్నారు.

వన్యప్రాణులు, సాహసాలు, సురక్షిత సౌకర్యాల మేళవింపుగా సరికొత్త పర్యాటక ఆకర్షణ అందించాలన్న లక్ష్యంతో నైట్ సఫారీ, అడ్వెంచర్ పార్క్‌ను యూపీ సర్కారు అభివృద్ధి చేయనుంది. ఎకో-టూరిజం, జీవవైవిధ్య సంరక్షణను ప్రోత్సహించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందని చెబుతోంది.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం.. కొలీజియం కీలక నిర్ణయం

దిల్లీ: దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో



భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో జస్టిస్ వర్మ వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. దీనిపై కేంద్రం ఆమోదం లభించాక తుది ప్రకటన వెలువడనుంది.

న్యాయమూర్తి అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చినట్లు వార్తలు రావడంతో సుప్రీంకోర్టు కొలీజియం ఈ అంశంపై అత్యవసరంగా విచారణ ప్రారంభించింది. జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు ఇదివరకే పేర్కొంది. అయితే ఆ నిర్ణయంపై కొలిజియంలోని కొందరు సభ్యుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఇదిలా ఉంటే.. ఈ రోజు దిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ కీలక ప్రకటన చేసింది. ఆయనను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అది అమల్లో ఉంటుందని తెలిపింది. కానీ ఇంతలోనే కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది.

అవి నోట్ల కట్టలే!

జస్టిస్ వర్మ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. దిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈమేరకు స్పష్టం చేశారు. తాను గానీ, తన బంధువులు గానీ ఎటువంటి నోట్ల కట్టలను గదిలో ఉంచలేదని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా దీనిని పేర్కొన్నారు. తమ నగదు ఉపసంహరణలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ యాప్‌లను వాడతామని, కార్డులతో లావాదేవీలు జరుపుతామని వివరించారు. తాము ఆ గదిని.. సాధారణంగా ఉపయోగంలో లేని ఫర్నిచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచడానికి వాడతామని తెలిపారు. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. మూడు తరాలుగా ఆయన కుటుంబం గురించి తనకు తెలుసని పేర్కొన్నారు.

# పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

మొదటిపేజీ తరువాయి

ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

# ఎస్‌ఆర్‌నగర్‌లో భారీపేలుడు

మొదటిపేజీ తరువాయి

### క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్ ఐదుగురికి గాయాలు

ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టాపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణం..

# మండిపడ్డ కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ పోలీసులు, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా బాధితురాలికి అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. ఈ ఘటన రైల్వే పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు లాంటిది అని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆశా వర్కర్లను తక్షణమే విడుదల చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు.

ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. కాంగ్రెస్ చేసిన నయ వంచన పై ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, తప్పించుకుంటున్నది. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు.

అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లు హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఇచ్చిన హామీ నెరవేర్చే దాకా ఆశా వర్కర్ల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

## జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి



సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

## పార్లమెంటు సభ్యుల వేతనాలు పెంపు

దిల్లీ: పార్లమెంటు సభ్యులకు ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కేంద్రం పెంచింది. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచుతూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. అలాగే, సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు పేర్కొంది. మాజీ పార్లమెంటు సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది.

## వడగళ్ల రైతులను ఆదుకోవాలి నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని పలు జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్లు ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు...వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు నష్టం వాటిల్లినట్లు- తెలిపారు. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటిపర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రాంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

# డ్రెయిన్ల ఆధునీకరణ పనులు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

డ్రెయిన్ ఆధునికీకరించిన అనతికాలంలోనే ఆక్రమణలు, పూడుకతో పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం వచ్చిందంటే సమీపంలోని పంట పొలాలు ముంపుబారిన పడడం ఆనవాయితీగా మారింది. ఈ ఒక్క డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంట భూములు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. కొఠాలపర్రు, తాడేరు, వల్లూరు డ్రెయిన్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు ప్రమాదం పొంచి ఉంది. అనేక గ్రామాల్లో డ్రెయిన్‌లో పలుచోట్ల గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. పెనుమంచిలి, ఆచంట, వల్లూరు వంతెన వద్ద ఇదే రీతిలో ఎగువ నుంచి వచ్చిన చెత్తా చెదారం భారీగా రాడడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తుతోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. నీరు లేకుండా నారుమడులు ఏ విధంగా వేయాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆచంట, వేమవరం, వల్లూరు, పెనుమంచిలి పరిసరాల శివారు భూములకు పంట కాలువ గుర్రపుడెక్కతో పూడుకుపోవడంతో నీరు ఆలస్యంగా అందింది.

# వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి

వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు- అధికారులు తెలిపారు. జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

# ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో భ్రమలు తొలిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు మాజీ సిఎం కేసీఆర్ పాలన గుర్తొస్తున్నదని అన్నారు. పదేళ్లపాటు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ పాటుపడ్డారని, 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నా మార్పు కనిపించడం లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వేముల ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ సీఎంగా ఉంటే బాగుండేదని అంటున్నారని చెప్పారు. వచ్చే నెలలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ విజయవంత్ కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 25 2025

# రైతులను అరిగోస పేడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

## – మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

పంట పోలాలను నీల్ల అందించాక రైతులను అరిగొస సిఎం రెవంత్ రెడ్డి అరిగోస పెడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు లేక పంటలు ఎండిపోయి ప్రజలు తల్లడిల్లుతున్నారని, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా ప్రశ్నించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్కడ చూసినా రైతులు అరిగోసపడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పంట పొలాలకు సరిగ్గా నీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో పాటు తాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో తిప్పలను పడాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలతో కలిసి దాదాపు 180 కిలోమీటర్లు గోదావరి గోస పేరుతో పాదయాత్ర నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సమస్యలను వివరించారని పేర్కొన్నారు. దీనిపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఒకసారి గోదావరి వద్దకు వెల్లి చూస్తే వారికే అర్థమవుతుందని, అందరికీ కనిపించి వారికి మాత్రమే కనిపించడం లేదంటే వాళ్లే అర్థం చేసుకోవాలని హితవు పలికారు. మండుటలో పాదయాత్ర నిర్వహిస్తే ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ పదవి దక్కించుకున్నదని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి సాగు నీటిని ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం తాగు, సాగు తాగునీటితో సస్యశ్యామలం అయ్యే వరకు ఊరుకునేది లేదన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం జలసిరిలను సంతరించుకుందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు కౌశిక హరి, రాకం వేణు, బోడ్డు రవీందర్, గాధం విజయ, కల్వచర్ల కృష్ణ వేణి, కవిత, సరోజిని, ఆడప శ్రీనివాస్, బోబ్బలి సతీశ్ కుమార్, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, కొడి రామకృష్ణ, రామరాజు, అవునూరి వెంకటేష్, గుర్రం పద్మ, వెంకటస్వామి, ఓదేలు, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ లో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

గోదావరిఖని గౌడ కుల భాందవుల కళ సాకారం కాబోతుందని, ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఏప్రిల్ 2,3,4 తేదీలలో విగ్రహ ప్రతిష్టాపన జరుగనుందని గోదావరిఖని గౌడ కుల సంఘం సభ్యులు మేరుగు హనుమంత్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలో రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణంతో గౌడ కుల భాందవుల ప్రతిష్ఠత పెరుగనుందని తెలిపారు. గౌడ కుల భాందవుల కులదైవం రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టాలన్న కల చాలా ఏళ్లుగా ఉందని అది ఇప్పుడు సాకారం కాబోతుందన్న తరుణంలో గోదావరిఖని పట్టణంలోని గౌడ కుల భాందవులు అందరూ తరలివచ్చి ఏప్రిల్ 2,3,4 తేదీలలో జరుగనున్న రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో గౌడ కుల భాందవులు కోట రవి గౌడ్, వంగ శ్రీనివాస్, ఆరేల్లి పొషం, ముక్క రాజయ్య, మండ రమేష్, బిందె నాగభూషణం, తోడేటి శంకర్ గౌడ్, జనగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చ్ 24.**

సోమవారం రోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ బస్సు యాత్రలో భాగంగా.. మంథనిలో ఏప్రిల్ 21నాహైదరాబాద్ లో జరిగే ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ ఉద్దేశించి 33 జిల్లాలలో పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా మంథని పెట్రోల్ బంక్ చౌక్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్ధిల్ల శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల పోరం నాయకులు, నాయకురాల్లు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు మా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరగా దానికి మంత్రి నేను ఉన్నాను నాకు అంత తెలుసు మీ హామీలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి మీ సమస్యను త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు నాయకత్వంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు. పోతు జ్యోతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటోళ్ళ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి, మీడియా ఇంచార్జ్ సురేందర్, రాష్ట్ర కార్యదర్శి మంథని విజయ్ కుమార్, మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, తోడేటి శంకర్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దొబ్బెట చంద్రకళ, రాష్ట్ర కార్యదర్శి లలితా ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి సీతక్క, అనుముల కళావతి, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మంద భాస్కర్, కార్యదర్శి దామ సదయ్య, మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, దుబ్బాక పారతక్క, జిల్లా కార్యదర్శి కంకటి శ్రీనివాస్, రైతు సందీప్, జ్యోతి ఠాగూర్ తదితర రాష్ర జిల్లా మండలాలు నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ జాయింట్ సెక్రెటరీగా జాగరి రజిత

**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చ్ 24.**



సోమవారం రోజు రామగిరి మండలం పొన్నూరు గ్రామానికి చెందిన జాగరి రజిత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేయగా,పార్టీలో తన పనితనం చూసి అసంఘటిత కార్మికులకు న్యాయం చేయాలని మహిళా కాంట్రాక్ట్ కార్మికుల బలోపేతం చేసి,కార్మికులకు న్యాయం చేయాలని దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కనిస వేతనల సలహా మండలి జనక్ ప్రసాద్, ఐఎన్టియుసి సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్ పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీ గా జాగరి రజిత ను నియమించారు.

# ఉద్యోగం ఇవ్వండి కానీ సంకెళ్ళు కాదు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మర్చి 24**





ఏఐసీసీ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు చేపట్టిన "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమంలో భాగంగా, రేపు 25-03-2025 మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఉద్యోగం ఇవ్వండి కానీ సంకెళ్ళు కాదు అంటూ ఢిల్లీలో జరిగే పార్లమెంట్ ముట్టడికి, హుజురాబాద్ నియోజకవర్గం నుండి బయలుదేరిన జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలుపే శాసనంగా ఏఐసీసీ నుండి మొదలుకొని మండలం వరకు ఏ పిలుపు ఇచ్చిన తూచ తప్పకుండా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పరిపాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుండి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడించేందుకు కదం తొక్కడం జరుగుతుందన్నారు.బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగబోయే "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమానికి బయలుదేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి బీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వెంట ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్ తదితరులు తరలి వెళ్ళారు.

# ఉగాది పురస్కారం అందుకున్న శంకర్ గౌడ్



**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చి 24**

రామగిరి మండలం,బేగంపేటకు చెందిన బుర్ర శంకర్ గౌడ్ కు బిట్ బిట్ డాన్స్ అకాడమీ సంస్థ సోమవారం ఉగాది పురస్కారం అందజేసి ఉత్తమ గాయకుడిగా అవార్డు అందజేశారు.గత 30 సంవత్సరాల నుండి కళా రంగంలో పరిసరాల పరిశుభ్రత,ఎయిడ్స్ నిర్మూలన,సారా నిషేధం, అక్షర ఉజ్వల,పచ్చదనం పరిశుభ్రత,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అనేక సామాజిక గీతాలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నటువంటి శంకర్ గౌడ్ ఉగాది పురస్కారం,అవార్డు అందుకోవడం పట్ల ప్రముఖ రాజకీయ నాయకులు అభినందనలు,హర్షం వ్యక్తం చేశారు.

# పైపు లైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు..

## – ఎమ్మెల్యే సత్యనారాయణ..

**కరపత్రం శంకరపట్నం మార్చి 24**



పైపుల నిర్మాణం కోసం నియోజకవర్గంలో నిధులు మంజూరు అయినట్లు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కారంపల్లి సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్తి వివరాలను వెల్లడించారు.కరీంనగర్ జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం, గన్నేరువరం మండలాలకు 71.40 లక్షల రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో పైపు లైన్లు వేసేందుకు ఈ నిధులు మంజూరైనట్టుగా ఆయన వివరించారు.మానకొండూర్ మండలానికి రూ.35.30 లక్షలు,మానకొండూర్ మండలానికి రూ.35.30 లక్షలు, మంజూరు కాగా, ముంజంపల్లి గ్రామానికి రూ.8.30 లక్షలు, చెంజర్లకు రూ. 5 లక్షలు, గంగిపల్లి కి 9.50 లక్షలు, బంజేరుపల్లికి రూ. 4 లక్షలు, కొండపలకలకు రూ. 8.30 లక్షలు కేటాయించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. శంకరపట్నం మండలానికి రూ.19.40 లక్షలు,శంకరపట్నం మండలానికి 19.40 లక్షలు మంజూరు కాగా, అర్కండల్ గ్రామానికి రూ.50వేలు, గద్దపాకకు లక్షా 50వేలు,కాచాపూర్ కు రూ.2 లక్షలు, కేశవపట్నానికి రూ.3 లక్షలు, కొత్తగట్టుకు రూ. 2 లక్షలు, లింగాపూర్ కు లక్షా 50వేలు, మెట్ పల్లికి రూ.40వేలు, ముత్తారానికి లక్షా 50వేలు, రాజాపూర్ కు రూ.లక్షా 50వేలు, తాడికల్ కు రూ.2.50 లక్షలు, చింతగుట్టకు లక్ష రూపాయలు కేటాయించినట్టు ఎమ్మెల్యే వివరించారు.గన్నేరువరం మండలానికి రూ.16.70 లక్షలు,గన్నేరువరం మండలానికి రూ.16.70 లక్షలు మంజూరు కాగా, పంతుల్ కొండాపూర్ గ్రామానికి రూ. 2 లక్షలు, హన్మాజీపల్లికి రూ.60వేలు, గునుకుల కొండాపూర్ కు రూ.లక్ష, మాదాపూర్ కు రూ.లక్ష, గన్నేరువరానికి రూ.3.50 లక్షలు, చొక్కారావుపల్లికి రూ.2 లక్షలు, సాంబయ్యపల్లికి రూ.2 లక్షలు, చాకలివానిపల్లికి రూ. 2 లక్షలు, గుండ్లపల్లికి రూ.2 లక్షలు కేటాయించినట్టు డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.

# గంజాయి పట్టుకున్న కోరుట్ల పోలీస్



ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

## – గంజాయి అమ్ముతున్న ఇద్దరి నిందితుల అరెస్ట్

బైక్ పై 2 కిలోల గంజాయిని తరలిస్తుండగా మేడిపల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద పట్టుకున్న పోలీసులు.ఈ మధ్య గంజాయి విక్రయాలు చాలా వెలుగు చూస్తున్నాయి.ఈ అపరాధాలను అడ్డుకోవడానికి పోలీసులు విపరీతంగా శ్రమిస్తున్నారు.అందిన సమాచారం మేరకు కోరుట్ల పోలీసులు వలపన్ని, 2.2 కిలోల గంజాయి, 2 సెల్ ఫోన్లు,ఒక బైక్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించిన కోరుట్ల పోలీసులు.

## గ్రంథాలయానికి కుర్చీలు అందజేసిన బిజెపి నాయకులు శ్రీనివాస్ గార్గె



కరపత్రం బాన్సువాడ మార్చి 24

బాన్సువాడ గ్రంథాలయానికి వచ్చే నిరుద్యోగులకు చదువుకునేందుకు వీలుగా లేకపోవడంతో సోమవారం బాన్సువాడ బిజెపి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గె 20 కుర్చీలు, ప్యాడ్స్, స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గార్గె మాట్లాడుతూ గ్రంథాలయ భవనాన్ని పూర్తి చేసి నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్న తాత్కాలిక గ్రంథాలయంలో పాఠకులు, నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహించడం సరికాదని, నూతన గ్రంథాలయా నిర్మాణ పనులు చేపట్టాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారానికి విచ్చేసిన నాయకులు శ్రీనివాస్ గార్గే ఇచ్చిన హామీ మేరకు కుర్చీలు అందజేసినందుకు నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుప్తి ప్రసాద్, నాయకులు అర్సపల్లి సాయిరెడ్డి, మోహన్ రెడ్డి, డాకయ్య, బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్, రాజాసింగ్ ,లక్ష్మణ్ ,నాంపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘానికి బోరు వేయించిన కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాసరావు

కరపత్రం బాన్సువాడ మార్చి 24



బీర్కూరు మండలంలోని బరంగ్ ఎడిగి గ్రామంలోని మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపానికి కాంగ్రెస్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు తన సొంత ఖర్చులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సభ్యులు కాంగ్రెస్ నాయకులు యలమంచిలి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రోణవల్లి సతీష్, డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నసుల్లాబాద్ పార్టీ మండల అధ్యక్షులు నందు పటేల్, నాయకులు భాద్యనాయక్, అనిల్ శ్రీనివాస్ లక్ష్మణ్, గంగప్ప, మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఆరు రోజుల జైలు శిక్ష...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

పట్టణంలో బైపాస్ రోడ్డు రవి గార్డెన్ వద్ద సులేమాన్ నగర్ కు చెందిన కారు డ్రైవర్ షేక్ ముగ్ధుమ్ తన కారును అతివేగంగా, ఆజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్లి ముందు వెళుతున్న ఒక స్కూటీ ని ఢీ కొట్టడంతో స్కూటీపై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని సోమవారం పట్టణలోని న్యాయస్థాన సముదాయంలోని కోర్టులో హాజరు హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేషతల్ప సాయి నిందితుడికి ఆరు రోజుల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరినామా విధించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమం.... మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



కరపత్రం బాన్సువాడ మార్చి 24

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవితతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలంలోనే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పాలన అర్థమైందని, రాష్ట్రంలో కెసిఆర్ పాలనలోని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. బాన్సువాడ లో పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేష్, సాయిబాబాలను ఆయన అభినందించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారే ముఖ్యమని, అధికారం ఉన్నప్పుడు వచ్చేవారు నిజమైన కార్యకర్తలు నాయకులు కారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ సంపత్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నాయకులు మోచి గణేష్, సాయిబాబా, గౌస్, శివ సూరి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



తెలంగాణ ప్రగతిశీల భవన,ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టీయుసీఐ) రాష్ట్ర 3వ మహాసభ పోస్టర్లను టీయుసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డులు అందించాలన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను పెంచాలన్నారు. కార్మికులందరికీ బైకులను అందజేయాలన్నారు. ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలను ఆపాలన్నారు. సంక్షేమ బోర్డులో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడం రాష్ట్ర మహాసభలో చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు. ఈనెల 25న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల భవన & ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టి యు సి ఐ) రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, నాయకులు పి.రవి, డి.కిరణ్, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ గడ్డ బిఆర్ఎస్ అడ్డా... ఎమ్మెల్సీ కవిత

- పార్టీకి కార్యకర్తలే బలం... ఎమ్మెల్సీ కవిత
- బాన్సువాడలో ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్సీ కవిత





కరపత్రం బాన్సువాడ మార్చి 24

రాష్ట్రం ఏర్పడినటువంటి బిఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశీర్వాదంతో పదేళ్లు సుపరిపాలన అందించడం జరిగిందని, బాన్సువాడ గడ్డ బిఆర్ఎస్ పార్టీకి అడ్డా అని పార్టీలోకి నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ కార్యకర్తలే పార్టీకి బలం బలగమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని జమా మసీదులో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సీ కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఎంతో దీక్షతో ఉపవాసాలు ఉంటారని వారందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని, రాష్ట్ర ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసగిస్తుందన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లేక తల్లడిల్లి పోతున్నారని, రాష్ట్రంలో ముస్లిం హిందువులు అన్నదమ్ముల వలె ఉన్నారని, దేశమంతా గంగ జమునల తెలంగాణ రాష్ట్రం ఉండేదన్నారు. గతంలో ముస్లిం విద్యార్థులకు విదేశీ విద్యా కొరకు 20 లక్షల రూపాయలు ఇచ్చేదని ప్రస్తుతం ఏ ఒక్క విద్యార్థి కూడా రూపాయి అందించలేదన్నారు.

**ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని నిలదీయాలి...**

బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీలో చేరి ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన స్థానిక ఎమ్మెల్యేను ప్రజలు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఎప్పుడు ఇస్తారు అని ఎమ్మెల్యేను బాన్సువాడ ప్రజలు అడగాలన్నారు. ప్రభుత్వానికి ఎటువంటి సలహాలు ఇస్తున్నారు కానీ ముస్లింలకు బడ్జెట్ లో ఎంత ప్రాధాన్యం కల్పించారో చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 15 నెలల కాలంలో 40 సార్లు ఢిల్లీ వెల్లారని, అదిలాబాద్ జిల్లాలోని జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ కూడా లేదని, ముస్లిం హిందువుల ఇల్లు కాలిపోయిన వాటిపై సమీక్ష జరిపే సమయం ప్రభుత్వానికి లేదన్నారు. వాటికోసం నియోజకవర్గంలో కష్టపడి పనిచేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేష్ లకు అండగా పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పార్టీకి వారు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, అయేషా షకిల్,మాజీ గ్రంథాలయ చైర్మన్ సంపత్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్,నాయకులు మోచి గణేష్, ఎర్రవాటి సాయిబాబా, గౌస్, శివ సూరి, నర్సింలు గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్ కు టీజిఓ సంఘం వినతి పత్రం

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



టీజిఓ సంఘం ఆధ్వర్యంలో వివిధ ఎన్నికలలో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు,అధికారులకు ఒక నెల గౌరవ వేతనంను వెంటనే ఇప్పించాలని టీ.జి.ఓ. సంఘం అధ్యక్షులు అలుక కిషన్,కార్యదర్శి అమృత్ కుమార్ సోమవారం నిజామాబాద్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సెక్షన్ ఆఫీసర్‌తో ఈ విషయాన్ని సమీక్షించి, ఆలస్యం చేయకుండా ప్రధాన ఎన్నికల అధికారి కి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో తీసుకున్న త్వరిత చర్యను తాము అభినందిస్తున్నామన్నారు. అదనంగా కలెక్టర్ కాంప్లెక్స్‌లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి ఐడీఓసీలో సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ మరొక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ చొరవ ఇంధన సామర్థ్యం, స్థిరమైన పాలనా పద్ధతులకు దోహదం చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం కలక్టరేట్ ప్రాంగణంలో వాహనాలు నిలువు స్థలం (పార్కింగ్) గురించి ఆందోళనలను లేవనెత్తామనితెలిపారు. ఇక్కడ వాహనాలు ప్రస్తుతం చాలా వేడి పరిస్థితులలో సరైన షెల్టర్ లేకుండా పార్క్ చేయబడుతున్నాయన్నారు. ఈ అసౌకర్యాన్ని మెరుగుపరచడానికి వాహనాలకు తగిన రక్షణ కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఉద్యోగుల ప్రయోజనం కోసం ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవి సింగ్, చందర్, దండు స్వామి, గంగాధర్, రామస్వామి, గోవర్ధన్,కీర్థిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- దరువు అంజన్న...
- పేద విద్యార్థులకు సైకిల్ల పంపిణీ...




కరపత్రం కుత్బుల్లాపూర్ మార్చి 24 :

సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని,గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు. ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు,చంద్రశేఖర్ మాట్లాడుతూ,విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు,అమెరికాలో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు,విద్యలో ముందంజలో రాణిస్తున్న రాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు,ఈ కార్యక్రమం లో ఉపాధ్యయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.